30న మెగా జాబ్‌మేళా

మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్, జనవరి 27 : ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30న మెగా జాబ్‌మేళా నిర్వహించను న్నారు. ఇందుకు సంబంధించిన పోస్ట ర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలే రులో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజా రామ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నాగమణి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్, బీపీఓ, ఆరోగ్య సేవలు, ఈ కామర్స్, ఆర్థిక సేవల రంగాలకు సంబంధించి 15 కంపెనీలు మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటా యన్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న వారు, ఉత్తీర్ణులైన అభ్యర్థులు విద్యార్హతల ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కాలేజీలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

మత్తడి మరమ్మతులు చేపట్టాలని వినతి

రాజాపేట, జనవరి 27 : మండలంలోని కుర్రారం చెరువు మత్తడి మరమ్మతులు చేప ట్టాలని గ్రామ రైతులు సోమవారం ఆలే రులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. మత్తడికి మరమ్మతులు చేయకపోవడంతో చెరువు నిండితే నీరు వృథాగా పోతుందన్నారు. మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతలు

భువనగిరి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ కె.గంగాధర్

భువనగిరి అర్బన్/ భూదాన్ పోచంపల్లి/ మోత్కూరు, జనవరి 27 : భువనగిరి, భూదాన్ పోచంపల్లి, మోత్కూరు మున్సిపా లిటీల ప్రత్యేక అధికారిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ సోమ వారం ఆయా మున్సిపల్ కార్యాలయాలో వేర్వేరుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భువనగిరిలో మున్సిపల్ కమి షనర్ పి.రామానుజులరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పోచం పల్లిలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నా యక్ శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేశారు. మోత్కూరులో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాల్లో పశువులకు పరీక్షలు చేయించాలి

- జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ రాజశేఖర్

సంగెంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ రాజశేఖర్

వలిగొండ, జనవరి 27 : పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధుల నివారణకు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాల్లో రైతులు తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని సంగెం గ్రామంలో సోమవారం నిర్వహించిన పశు వైద్య శిబిరంలో ఆయన పాల్గొని పశువులకు గర్భకోశ వైద్య పరీక్షలు నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ, నట్టల నివారణ మందులు పంపిణీ చేసి పశువులకు చూడి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించా లన్నారు. అనంతరం దూడల ప్రదర్శన చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది మహేశ్, రేఖ, మల్లేశం, ఉపేందర్, వెంకటరమణ, శ్రీశైలం, మల్లేశం, స్వామి పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీఓకు వినతి

ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

చౌటుప్పల్, జనవరి 27 : విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని చౌటు ప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డికి బీసీ విద్యార్థి సంఘం నాయకులు సోమవారం వినతి పత్రం అందించారు. విద్యార్థులకు రావా ల్సిన రూ.7,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వినతిలో పేర్కొ న్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.5వేల స్కాల ర్‌షిప్‌ను రూ.20వేలకు పెంచాలని కోరారు. విద్యా శాఖ మంత్రిని నియమించి రానున్న బడ్జెట్‌లో విద్యకు 20శాతం నిధులు కేటా యించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్, నాయకులు ఎడ్ల మహలింగం, అశోక్, సందీప్ ఉన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 10 : పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు ఆధ్వ ర్యంలో రాయగిరి – మోత్కూరు ప్రధాన రహ దారిపై చందుపట్ల స్టేజీ వద్ద బీపీసీఎల్ పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. బంకును బ్యాంకు చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం బ్యాంకు నిరంతరం పాటుపడుతుంద న్నారు. ఖాతాదారులైన రైతులకు అందుబా టులో ఉండి సమగ్ర సేవలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మాజీ చైర్మన్ బల్లూరి మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

హెరిటేజ్‌ను కాపాడేందుకే మదర్ డెయిరీ ఆస్తుల అమ్మకానికి కుట్ర

- నార్మాక్స్ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నార్మాక్స్ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, జనవరి 27 : ఆంధ్రా ముఖ్యమంత్రికి చెందిన హెరిటేజ్‌ను కాపా డడం కోసం మదర్ డెయిరీ ఆస్తుల అమ్మకా నికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరులో సోమవారం విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ – రంగారెడ్డి జిల్లాల్లో వ్యవసా యానికి అనుబంధంగా ఉన్న పాడి పోషణ ఎన్నో కుటుంబాలకు ఆసరా అవుతుంద న్నారు. దీనిని నాశనం చేయడం కోసం మదర్ డెయిరీ ఆస్తులను అమ్మకానికి పెట్టా రని ఆరోపించారు. రైతు ప్రభుత్వమని చెప్పూనే రైతుల ప్రయోజనాలకు ఉపయోగ పడే ఆస్తులను ఎలా అమ్ముతారని ప్రశ్నిం చారు. చిట్యాలలోని విలువైన మదర్ డెయిరీ ఆస్తులను అమ్మితే ఊరుకునేది లేద న్నారు. నల్లగొండలో మంగళవారం జరుగ నున్న రైతు మహాధర్నాకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పొన్నెబో యిన రమేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్ష, కార్యదర్శులు జంగ శ్రీను, గజ్జి మల్లేశ్, నాయకులు సోంమల్లు, అనిల్‌కుమార్, మత్స్యగిరి పాల్గొన్నారు.

'పాఠశాల భవనం కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి'

మోత్కూరు, జనవరి 27 : మండలం లోని దత్తప్పగూడెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం, ప్రహరీని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఎలుగు సత్తయ్య, ఎలుగు గంగు మల్లు అన్నారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పాత భవనం, గత ప్రభుత్వం పాఠశాల చుట్టూ నిర్మాణం చేసిన ప్రహరీని ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన కొందరు కూల్చివే శారన్నారు. ఈ విషయంపై ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. ప్రభుత్వ అనుమతి లేకుండా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుండు యాదయ్య, సోమయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడి.. నీతిమాలిన చర్య

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, జనవరి 27 : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ప్రజల పక్షాన ప్రభు త్వాన్ని నిలదీయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్ప డడం, కేసులు పెట్టడం నీతిమాలిన చర్య అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమ వారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు ముందస్తు ప్రణాళిక ప్రకారం సమావేశాల వద్దకు కోడి గుడ్లు, టమాటాలు తెచ్చి దాడులకు పాల్పడు తున్నారన్నారు. గణతంత్ర వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రి 12గంటలు దాట గానే రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు పడుతాయని చెప్పారని, 15 నిమిషాల తర్వాత మార్చి31లోపు పూర్తి స్థాయిలో జమ అవుతాయని మాట మార్చడం ఊసరవెల్లి సిగ్గుపడేలా ఉందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్లు ఉచ్చరించకుండా రేవంత్‌రెడ్డి ఏ ఒక్క సమావే శంలో ప్రసంగం పూర్తికాదన్నారు. గతంలో దావోస్ పర్యటనకు పోయిన ముఖ్యమంత్రి రూ.40వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని ప్రగల్బాలు పలికారని, నేటికీ ఒక్క పెట్టుబడి కూడా రాలేదని తెలిపారు. ఇటీవల మళ్లీ వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని రాష్ట్ర ప్రజ లను మోసం చేస్తూ పబ్బం గడుపుకొంటున్నా రని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులు తామే చేశామని గొప్పలు చెప్పు కోవడం ఆయనకే సాధ్యమన్నారు. జనవరి 26నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 4పథకాలు అమలు చేస్తామని చెప్పి మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఆ గ్రామం లోనే పథకాలు అమలు చేస్తామంటున్నారని, మిగిలిన గ్రామాల పరిస్థితి ఏంటని ప్రశ్నిం చారు. వాయిదా పద్ధతిలో కాలయాపన చేస్తూ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు గ్రామాల్లో ప్రభుత్వాన్ని, అధికార పార్టీ నాయ కులను నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేం దర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కర్ణాకర్, రాజేశ్, నాయకులు మల్లప్ప, బద్దునాయక్, భాస్కర్‌నాయక్, ఐలేశ్, వెంక టేశ్, కనకరాజు పాల్గొన్నారు.

సిద్ధయ్య కుటుంబానికి పరామర్శ

ఆలేరు టౌన్ : పట్టణ పరిధిలోని సాయిగూ డేనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండి సిద్ధయ్య ఇటీవల మృతిచెందగా.. ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత సోమవారం పరామర్శించారు. సిద్ధయ్య కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆమె వెంట మున్సి పల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, బాలరాజు, సుధీర్, చంద్రారెడ్డి, రాములు, పవన్, మహేందర్‌రెడ్డి, నగేశ్, నర్సింహులు ఉన్నారు.

నేటి రైతు మహా ధర్నాను విజయవంతం చేయాలి : బీఆర్ఎస్

రాజాపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుమలేశ్

బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్

బొమ్మలరామారం, జనవరి 27 : బీఆర్ ఎస్ రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోల గాని వెంకటేశ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొం డలో నిర్వహించే మహాధర్నాకు పార్టీ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. హామీలు అమలు చేయ లేక బీఆర్ఎస్ కార్యాలయాలు, నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజా స్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్పిస్తే కాంగ్రెస్ కార్యకర్తలకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిం చారు. పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, నాయకులు సత్యనారాయణ, భరత్, అశోక్, శేఖర్, స్వామి, సుధాకర్‌నాయక్, మహేశ్ గౌడ్, గణేశ్, లాల్‌సింగ్, సాగర్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : రైతుల పక్షాన బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే రైతు మహా ధర్నాను విజయవంతం చేయా లని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పాటి సుధాక ర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

రామన్నపేట : నలగొండలో నిర్వహించే మహాధర్నాకు రైతులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని గ్రామాల నుంచి రైతులు స్వచ్ఛందంగా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు.

మహాధర్నాకు తరలి రావాలి

రాజాపేట : నల్లగొండలో రైతు మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను నట్టేట ముంచిందన్నారు. గణతంత్ర దినోత్సవ వేదిక ద్వారా అర్ధరాత్రి నుంచే రైతు భరోసా డబ్బులు పడుతాయని చెప్పిన మాటలు నమ్మిన రైతులు బ్యాంకు వద్దకు వెళ్లి చూస్తే నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. సమా వేశంలో పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జల సాధన సమితి మండలాధ్యక్షుడు ఎర్రగోకుల జశ్వంత్, నాయకులు కాకాల ఉపేందర్, బెడిద వీరేశం, సుదర్శన్, ఉప్పలయ్యగౌడ్, నర్సయ్య. రాములు, వెంకటేశం పాల్గొన్నారు.

తుర్కపల్లి : నల్లగొండలో మంగళవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ రైతు మహాధ ర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మహా ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. సమావే శంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, సోషల్ మీడియా నియోజక వర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మారెమ్మ ఆలయంలో చోరీ

ఆలయంలో పరిశీలిస్తున్న పోలీసులు

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : మండ లంలోని మొరిపిరాల గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన 80తులాల వెండి కిరీటం, బంగారం పుస్తెల తాడుతోపాటు హుండీ లోని నగదును చోరీ చేశారు. సోమవారం గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆల యంలో పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : మండ లంలోని కూరెళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త తౌర్ర విష్ణు సోమ వారం రూ.5వేల విలువ గల క్రీడా దుస్తు లను అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, కూరెళ్ల మత్స్య గిరి, గడ్డం అశోక్ గ్రామ ప్రత్యేకాధికారి సంతోష్‌కుమార్ పాఠశాల అభివృద్ధికి రూ.5వేల నగదును అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం కట్ట రమేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఒకరికి గాయాలు

ఆలేరు రూరల్, జనవరి 27 : మున్సిపా లిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన మరి యాదాస్‌ను సోమవారం రాత్రి రైలు ఢీకొట్ట డంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మరి యాదాస్ సోమవారం రాత్రి 7:30 గంటల సమయంలో బహిర్భూమి కోసం ఇంటి నుంచి వెళ్లాడు. కాలనీ పక్కనే ఉన్న రైల్వేట్రా క్‌ను దాటుతున్న క్రమంలో కాజీపేట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దీంతో మరియాదాస్ ఎడుమ కాలు మోకాలి కింది భాగం పూర్తిగా తెగిపడింది. పరిస్థితి విషమయంగా ఉండ డంతో 108 అబులెన్స్‌లో భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : సీపీఐ

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 27 : క్షేత్రస్థా యిలో పరిశీలించి అర్హు లందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయా లని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ నెల 21నుంచి 24వరకు జరిగిన గ్రామ, వార్డు సభల్లో చాలా మంది అర్హుల పేర్లు జాబితాల్లో రాలేదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికా రులు పర్యటించి వాస్తవికంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త, పాత దరఖాస్తులను పునఃపరిశీలన చేసి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేశ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, లబ్ధిదా రులు ఎండీ రేష్మా, తస్లీమాబేగం, ఉడుత రమేశ్, కరుణాకర్, శ్రీశైలం పాల్గొన్నారు.

చెరువు మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

బొమ్మలరామారం, జనవరి 27 : మండ లంలోని మర్యాల, తదితర గ్రామాల చెరు వుల నుంచి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా చెరువులో మట్టిని తవ్వి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని అన్నారు. చెరువు కట్ట సమీపంలో కూడా 20ఫీట్ల లోతుకు మట్టిని తవ్వుతున్నారని, దీనివల్ల వర్షాకా లంలో చెరువులో నిండుగా నీరు చేరితే కట్ట తెగిపోయే ప్రమాదం ఉంటుందని తెలి పారు. రైతులు తమ పొలాలకు చెరువు మట్టిని తరలిస్తే అధికారులు రకరకాల నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తారని, అక్రమార్కులు యథేచ్ఛగా మట్టిని తరలిస్తుర్నా పట్టించుకోకపోవడం దారుణ మని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి మట్టి తవ్వే వారిపై చర్యలు తీసు కోవాలని కోరారు. లేకుంటే రైతులతో కలిసి తాసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వ హిస్తామని హెచ్చరించారు. మంద రాజు, ముద్దం మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్, దేవేం దర్, రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

'యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను స్వాగతించవద్దు'


తుర్కపల్లి : తాసీల్దార్ దేశ్యాకు వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

తుర్కపల్లి, జనవరి 27 : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1నుంచి అమల్లోకి తీసుకు రానున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించవద్దని పీఆర్ టీయూ టీఎస్ జిల్లా అధ్య క్షుడు కుంట్ల అమరేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ మాస పత్రిక సంపాదకవర్గ సభ్యుడు బల్ల ఉపేందర్‌రావు కోరారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ దేశ్యాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాదని, దాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను వర్తింపజే యాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు బాశెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంపత్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రాజగోపాల్, రమేశ్, శ్రీధర్, మధుకర్, మీనాదేవి పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 27 : ప్రజావా ణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్ప టికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు అలసత్వం వహించవద్దన్నారు. సమస్యలను ఎప్పటిక ప్పుడు పరిష్కరించి ప్రజలకు సేవలందించా లని సూచించారు. అర్జీదారుల నుంచి 42 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, హౌసిం గ్‌కు 5, వ్యవసాయ శాఖకు 4, జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖకు 3, మున్సిపాలిటీకి 2, మెప్మా, పశు సంవర్ధక శాఖ, సర్వే ల్యాండ్, పంచాయతీరాజ్, వైద్య శాఖ, జిల్లా వెనుక బడిన తరగతులు, రవాణా, చేనేత, జౌళి, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. అద నపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, జడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడి ఫిర్యాదు

పదేండ్లుగా చేనేత వృత్తి చేసుకొని జీవి స్తున్న తనకు స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారని, తనను ఆదుకోవాలని పట్టణం లోని అర్బన్ కాలనీకి చెందిన చేనేత కార్మి కుడు మెరుగు లక్ష్మీనారాయణ ప్రజావా ణిలో అధికారులను కోరారు. వృత్తిలో భాగంగా పవర్‌లూమ్ నిర్వహిస్తున్నానని, కాలనీకి చెందిన కొందరు శబ్దం వస్తుందని ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించు కునే తనకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ గంగాధర్ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

బీబీనగర్ : మండలంలోని రాముని గుండ్ల తండా పంచాయతీ పరిధిలోని గోప తండా, సీనతండా, గన్యా తండా, కొక్కె తండా, ఎర్రబెట్టె తండా, మాపగుండల తండాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ ఎంపీటీసీ గోరుకంటి బాలచందర్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. మండల కేంద్రం నుంచి తండాలకు బస్సు వచ్చేలా చూడాలని కోరారు.

భూమి కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం ఇస్తున్న బంజారా సేవా సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణ పురం, జనవరి 27 : మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహ రాజ్ మందిరం, బంజారా భవనం నిర్మా ణాలకు అనువైన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కరంటోతు భిక్షపతినా యక్ కోరారు. ఈ మేరకు సోమవారం కలె క్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా 28 తండాల్లో 15వేల మంది గిరిజనులు ఉన్నా రని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కరంటోతు శ్రీనునాయక్, బాలునాయక్, కాట్రోతు సాగర్, బానోతు కిషన్, జగన్, రాంసింగ్, రఘు పాల్గొన్నారు.

'సంఘం డబ్బులు కాజేసిన వీబీకేపై చర్యలు తీసుకోవాలి'

వలిగొండ, జనవరి 27 : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన నాగలక్ష్మి మహిళా సంఘం సభ్యులు 2021 సెప్టెం బర్ 14న బ్యాంకులో రూ.10లక్షల లోన్ తీసుకున్నారు. లోన్ సంబంధించి నెల నెలా వాయిదాలను బ్యాంకులో జమ చేయమని గ్రామ వీబీకే చలిచీమల రాణికి సంఘం సభ్యులు నగదు రూపంలో ఇస్తూపో యారు. గడువు కాలం పూర్తి కావడంతో సంఘం సభ్యులు కొత్త రుణం కోసం ఇటీ వల బ్యాంకుకు వెళ్లగా.. ఇంకా రూ.4 లక్షలా 36వేల అప్పు ఉందని బ్యాంకు అధికా రులు తెలిపారు. కొత్త లోన్ కావాలంటే పాత అప్పు మొత్తం చెల్లించాలని సంఘం సభ్యులకు సూచించారు. వీబీకేకు నెల నెలా చెల్లించిన డబ్బులు బ్యాంకులో జమ కాక పోవడంతో విస్తుపోయిన సంఘం సభ్యులు రాణిని నిలదీశారు.

దాంతో ఆమె డబ్బులు పొరపాటుగా శ్రీనిధి ఖాతాలో పడ్డాయని, అప్పు ఖాతాలో జమ చేసి 15 రోజుల్లో క్లియర్ చేస్తానని సంఘం సభ్యులకు చెప్పి ఆ మేరకు చెల్లించింది. సంఘం డబ్బులు కాజే సిన వీబీకేపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

మంద కృష్ణ మాదిగకు సన్మానం

మంద కృష్ణను సత్కరించి బొకే అందజేస్తున్న నాయకులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 27 : పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు మంద కృష్ణ మాది గను హైదరాబాద్‌లో పోచంపల్లి మండలానికి చెందిన ఆ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయనకు బొకే అందజేసి సత్కరిం చారు. జూలూరు మాజీ సర్పంచ్ యాకరి రేణుక, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నర్సింగ్‌రావు, నరసింహ, నాయకులు భిక్ష పతి, స్వామి పాల్గొన్నారు.

'పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

డిప్యూటీ తాసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ మండలాధ్యక్షుడు ఉమాశేఖర్, సంఘం సభ్యులు

మోటకొండూర్, జనవరి 27 : ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు సమస్యగా మారిన కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆ ర్‌టీయూ టీఎస్ మండలాధ్యక్షుడు ఉమాశే ఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్ అన్నారు. పాత పింఛన్ విధానాన్ని పునరు ద్ధరించాలని కోరుతూ సోమవారం డిప్యూటీ తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా యూపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టా లని చూస్తుందని, దానిని అనుమతించకుండా కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేశ్, ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రమేశ్, శ్రవణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, భవాని, శ్యాంసుందర్‌రెడ్డి, సుధారాణి, శ్రీలత, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

ఎంపీడీఓ రాములునాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న తిమ్మాపురం గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం), జనవరి 27 : ప్రజా పాలనలో భాగంగా పైలట్ గ్రామంగా ఎంపి కైన మండలంలోని తిమ్మాపురంలో ప్రభుత్వం ప్రారంభించిన 4 పథకాలను అర్హులందరికీ అందివ్వాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాములునాయ క్‌కు సోమవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామంలో ఇంకా నిజమైన అర్హులు ఉన్నారని, సర్వే చేపట్టి అర్హులైన ప్రతి ఒక్క రికీ 4పథకాలు అందివ్వాలని కోరారు.